ప్రజాశక్తి

శనివారం 28 సెప్టెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

జాషువా విగ్రహం వద్ద నివాళు లర్పిస్తున్న అతిథులు

సత్కారం పొందుతున్న పురస్కార గ్రహీతలు గౌరునాయుడు, గుమ్మా సాంబశివరావు

ధిక్కార స్వరం గుర్రం జాషువా

- జయంతి సభలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం
- గంటేడ గౌరునాయుడు, గుమ్మా సాంబశివరావుకు జాషువా కవితా పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు

తెలుగు సాహిత్యంలో సమకాలీన అంశాలపై తనదైన శైలిలో ధిక్కార స్వరం వినిపించిన గొప్ప కవి గుర్రం జాషువా అని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. జాషువా 129వ జయంతిని పురస్కరించుకొని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జాషువా కవితా పురస్కారం-2024 ప్రదానోత్సవ సభ స్థానిక బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావుకు, అభ్యుదయ కవి గంటేడ గౌరునాయుడికి విఠపు బాలసుబ్రహ్మణ్యం, కెఎస్ లక్ష్మణరావు, సాహితీవేత్తల చేతులమీదుగా సాహితీ పురస్కారాలను అందచేశారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య వక్తగా మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఒక్కో కవి ఒక్కో రూపంలో భావ వ్యక్తీకరణ చేస్తాడని, జాషువా కరుణ రసంతో తన కవిత్వం రాశాని అన్నారు. 1917 నుండి 1966 వరకూ సాగిన జాషువా కవిత్వ రచనా కాలంలో అంతర్జాతీయంగా రెండు ప్రపంచ యుద్ధాలు, బెంగాల్లో తీవ్రమైన కరువు, స్వేచ్ఛ సమానత్వం కోసం, వలస ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, ధనస్వామ్యంపై జరిగిన వర్గపోరాటాలు, సోషలిస్టు రష్యా ఆవిర్భావం, స్వాతంత్ర్య ఉద్యమం, పునరుజ్జీవ ఉద్యమాలు, ముఖ్యంగా కుల సమస్యపై ఇలా ప్రతి ఒక్క ఘటనలో జాషువా కవిత్వ ప్రాతినిధ్యం ఉందని తెలిపారు. కరుణ రసంలో కవిత్వ రాసినా దానిలో ఒక ధిక్కారస్వరం

2లో

పాడుడమా స్వేచ్ఛాగీతం నృత్యరూపకాన్ని ప్రదర్శిస్తున్న ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్ విద్యార్థులు

మాట్లాడుతున్న గుంటూరు విజయ్ కుమార్

రేపు సీతారాం ఏచూరి సంస్మరణ సభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని, వామపక్ష ఉద్యమాలు దిక్సూచిలాంటి గొప్ప నాయకుణ్ణి కోల్పోయాయయని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. నరసరావుపేట పల్నాడు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో ఏచూరి సంస్మరణ సభ ఆదివారం నిర్వహిస్తామని ప్రధాన వక్తగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ హాజరవుతారని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కష్ణయ్య, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలా.ఇ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతివరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్, ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి మోహిద్దీన్ బాషా పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. సీతారాం ఏచూరి మరణం దేశానికి, పీడిత ప్రజలకు తీరని నష్టమన్నారు. భావితరాలకు సీతారాం ఏచూరి జీవితం ఎంతో ఆదర్శప్రాయమని చెప్పారు. ఢిల్లీ జవహర్ యూనివర్సిటీలో అధ్యక్షుడిగా 3 సార్లు సీతారాం ఏచూరి ఎన్నియ్యారని, 1885లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన ఆయన అంతర్జాతీయ కమ్యూనిస్టు సంబంధాల విభాగాలకు నేతృత్వం వహించారని తెలిపారు. ఆర్థిక రంగాన్ని విశ్లేషించడంలో దేశంలోనే ఏచూరి మించిన వారు ఉండకపోవచ్చున్నారు. రాజ్యసభ సభ్యునిగా ఆయన ఉపన్యాసాలు దేశానికి దిశానిర్దేశం చేసేవిగా ఉండేవని, సోనియా గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఇతర ప్రముఖులు వారి సెషన్స్ లేకున్నా సీతారాం ఏచూరి ప్రసంగాలు వినేందుకు పార్లమెంటుకు వచ్చేవారని తెలిపారు. ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా మెలిగే తత్వం, నేర్చుకునే గుణగణాలున్న వ్యక్తి ఏచూరి అని అన్నారు.

అక్రమ రవాణాకు వీల్లేకుండా తనిఖీలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు పనితీరు చాలా కీలకమని, తెలంగాణ రాష్ట్రం నుండి పల్నాడు జిల్లాలోకి మద్యం, నగదు, గంజాయి వంటివి అక్రమంగా రవాణా కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అన్నారు. దాచేపల్లి మండలం పొందుగల అంతర్రాష్ట్ర చెక్ పోస్టును ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. అక్రమ రవాణాకు వీల్లేకుండా జాగ్రత్తగా తనిఖీలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాహనాలను నిత్యం క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఇదిలా ఉండగా నియోజవకర్గ కేంద్రమైన గురజాల పోలీసుస్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి నేరాల నియంత్రణపై సిబ్బందికి సూచనలు చేశారు. పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ వేగవంతం చేయాలని, రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని చెప్పారు. విజబుల్ పోలీసింగ్ నిర్వహించి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. ఎస్పీ వెంట దాచేపల్లి, గురజాల సిఐలు జి.వెంకటరావు, పి.భాస్కర్, ఎస్ఐలు శివనాగరాజు, వై.వినోద్‌కుమార్ ఉన్నారు.

ధ్రువపత్రాలు కోల్పోయిన వారికి ఉచితంగా జారీ

ప్రజాశక్తి - గుంటూరు

ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణంగా వివిధ ధ్రువపత్రాలు పోగొట్టుకున్న వారికి వాటి నకళ్లను జారీ చేసేందుకు ఏడు రోజులపాటు స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్టర్ డాక్యుమెంట్స్, ఆధార్, జనన, మరణ, వివాహ ధ్రువపత్రాలు, ఇతర సర్టిఫికెట్లను పొగొట్టుకున్నా లేదా వరద, వాన నీటి వల్ల చిరిగిపోయినా వాటిని జారీ చేస్తామని పేర్కొన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాలైన తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, కొల్లిపర, గుంటూరు తూర్పు, పశ్చిమ మండలాల్లోని వారెవరైనా తమ ధ్రువపత్రాలను కోల్పోతే వాటి కోసం రుసుమేమీ లేకుండా సంబంధిత సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

'గ్రీన్‌గ్రేస్' నిర్మాణాన్ని నిలిపేయాలని ఫిర్యాదు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు నగరంలోని జ్యూట్‌మిల్లు స్థలంలో పర్యావరణ అనుమతులు లేని గ్రీన్‌గ్రేస్ అపార్టుమెంట్ నిర్మాణాలను నిలుపుదల చేయాలని పొన్నూరు ఎమ్మెల్యే డి.నరేంద్ర కుమార్ కోరారు. దీనిపై పర్యావరణ, కాలుష్య నియంత్రణ బోర్డు విజయవాడకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. నాలుగు టవర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆదిత్య ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ 2015లో పర్యావరణ అనుమతులు తీసుకుందని, 2019లో ఆదిత్య సంస్థ ఒప్పందాన్ని రద్దు చేశారని పేర్కొన్నారు. భజరంగ్ జ్యూట్ మిల్లుగా ఉన్న పేరును ఏలూరు జ్యూట్ మిల్లుగా మార్పు చేసి ఏలూరు జ్యూట్ మిల్లులు తమ పేరుపై పర్యావరణ అనుమితికి బదిలీ దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పర్యావరణ, కాలుష్య అనుమతులు లేకుండా అపార్టుమెంట్ల నిర్మాణాలను ప్రారంభించారని నరేంద్ర కుమార్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలు సాధించుకోవడానికి సిఐటియు ఆధ్వర్యంలో 30న దేశవ్యాప్తంగా జరుగుతున్న అఖిల భారత డిమాండ్స్ డే జయప్రదంలో భాగంగా గుంటూరులో ర్యాలీ, ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బి లక్ష్మణరావు పిలుపునిచ్చారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను కలిసి కరపత్రాలు శుక్రవారం వివిధ వాడల్లో సిఐటియు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. 30వ తేదీన గుంటూరులో వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టర్ కార్యాలయం వద్ద వరకు జరుగుతున్న మహాప్రదర్శనను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో సిఐటియు మంగళగిరి పట్టణ నాయకులు వై కమలాకర్, బాలాజీ, తన్నీరు శ్రీరాములు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో తహశీల్దార్ తనిఖీ

ప్రజాశక్తి - తెనాలి

సివిల్ సప్లైయ్ గోడౌన్, రేషన్ షాపులను తహశీల్దార్ కె.వి గోపాలకృష్ణ శుక్రవారం పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న స్టాకు, దానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి రేషన్ షాపులకు పంపిణీ చేయాల్సిన సరుకుల వివరాలపై ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో 64 షాపులలో 34 షాపులకు సరుకులను లిఫ్ట్ చేసామన్నారు. అలాగే రూరల్ పరిధిలో 46 షాపులకు గాని 34 షాపుల కు సరుకులు పంపినట్టు చెప్పారు. ఆయన వెంట సిఎస్డీటి మూర్తి, సిబ్బంది ఉన్నారు.

కళ్లం కాలేజీలో సంకల్ప్ వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

కళ్లం ఇంజినీరింగ్ కాలేజిలో శుక్రవారం సంకల్ప్-2024 వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ విద్యార్థులు నాలుగువేల మందికిపైగా పాల్గొని వివిధ విభాగాలలో పేపర్ ప్రజంటేషన్, టెక్నికల్ క్విజ్ హ్యాకథాన్ ట్రెజరర్ హంట్, మార్కెట్ మేకర్స్, బిజినెస్ క్విజ్ మొదలైన పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన విర్టుసా సాఫ్ట్‌వేర్ నేషన్ హెడ్ జి.అభిషేక్ మాట్లాడుతూ ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థి మొదటి సంవత్సరం నుండి లక్ష్యాలను సాధించేందుకు, ఉద్యోగావకాశాలు పొందటానికి కృషి చేయాలని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక అంశాలపై పట్టు సాధించినప్పుడే ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. టెక్నికల్, మేనేజ్‌మెంట్ పోటీలతోపాటు, క్రీడా విభాగంలో చెస్, క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, త్రోబాల్, మొదలైన ఇండోర్, అవుట్‌డోర్ గేమ్స్ రెండ్రోజులపాటు నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కళ్లం మోహన్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పి.వెంకటేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, సంకల్ప్ సదస్సు కన్వీనర్ డాక్టర్ జి.కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి

స్వచ్ఛతపై సమాజంలో చైతన్యం తేవాలి

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజీలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో 'స్వచ్ఛ త హీ సేవా' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి మాట్లాడుతూ మహాత్మా గాంధీజి కలులుగన్న స్వచ్ఛభారత్‌ను అభివద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత అందరిదన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, స్వచ్ఛతపై ప్రజల్లో చైతన్యం తేవాలని సూచించారు. మార్పు మొదట మన నుండే ప్రారంభం కావాలని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు ఎన్ఎస్ఎస్ నిర్వహణ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ భానుమురళి, ఆర్.జయశైలజ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విరపు బాలసుబ్రహ్మణ్యం

ధిక్కార స్వరం గుర్రం జాషువా

(మొదటిపేజీ తరువాయి)

ఉందన్నారు. జాషువా ఒక జాతీయవాది అని, విశ్వనరుడని, మానవత్వం కలిగిన కవి అని విశ్లేషించారు. చిన్న చినన పదాలతోనే శక్తివంతమైన భావాలు ప్రకటించారని చెప్పారు. అనేక మంది అనేక విషయాలపై కవితా రచన చేసినా కుల సమస్య, అస్పృస్యతపై కవిత్వం రాసిన జాషువా నేటికీ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారన్నారు. కుల సమస్య ఎప్పటిదాకా ఉంటుందో జాషువా కవిత్వం కూడా అప్పటి దాకా ఉంటుందన్నారు. ఇప్పటికీ సమాజంలో ఆర్థిక, సామాజిక అంతరాలు, కుల వివక్షత కొనసాగుతున్న నేపథ్యంలో సమాజం మారాలి అని భావిస్తున్న కవులు అంతా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై తమదైన శైలిలో రచన సాగించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు, అభ్యుదయ కవి గంటేడ గౌరునాయుడికి జాషువా కవితా పురస్కారాలు అందచేయటం ముదావహం అన్నారు. గుంటూరు జిల్లా, వేజండ్లకు చెందిన సాంబశివరావు తెలుగు సాహితీ రంగానికి విశేష సేవలు అందించారన్నారు. దాదాపు 15 అవార్డులు వరించాయని, సామాజిక, సాంస్కృతిక అంశాలపై 27 రచనలు చేశారన్నారు. జాషువా సాహిత్యం-సామాజిక స్పృహ అనే అంశంపై 150కిపైగా ప్రసంగాలు చేశారన్నారు. 'పాడుదమా స్వేచ్ఛాగీతం-ఎగరేయుదమా జాతిపతాకం' గేయంతో ప్రజల్లో దేశభక్తి భావాన్ని నింపటమే కాకుండా అభ్యుదయ సాహిత్యాన్ని సమాజానికి అందించిన గొప్ప సాహితీవేత్త గంటేడ గౌరునాయుడు అని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం, దళవాయి పేటకు చెందిన ఈయన 'స్నేహ కళాసాహితి' సంస్థను ఏర్పాటు చేసి సాహిత్య సేవ చేస్తున్నారన్నారు. ఆయన రాసిన పాడుదమా స్వేచ్ఛాగీతం గేయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశంగా బోధిస్తుందన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష ఉన్నంతకాలం జషువా బతికే ఉంటాడని అన్నారు.

గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు మాట్లాడుతూ గుఱ్ఱం జాషువా ఉమ్మడి గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతంలో జన్మించడం జిల్లాకు గర్వకారణమని, జాషువా సమాజంలోని రుగ్మతులకు వ్యతిరేకంగా పోరాడారని, కుల, మత, ప్రాంతీయతత్వాలకు వ్యతిరేకంగాను, కుల వివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా తన సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్యం చేశారన్నారు. మహిళలపై అత్యాచారాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా తన కలాన్ని, గళాన్ని ఎక్కుపెట్టారని, నేటి ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజలోకి తీసుకవెళ్లాలని కోరారు. జాషువా తన జీతంలో స్వయంగా కుల వివక్షతను ఎదుర్కొని ఆయన అనుభవించిన బాధను తన రచనలలో వ్యక్తపరిచాడన్నారు. పురస్కార గ్రహీత గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ జాషువా కవిత్వం అంటే తనకు ఎంతో ఇష్టమని, జాషువా కవితా పురస్కారం తనకు అందించినందుకు విజ్ఞాన కేంద్రంకు ధన్యవాదాలు తెలిపారు. గంటేడ గౌరునాయుడు మాట్లాడుతూ తను కవిగా, రచయితగా మారాలనే స్ఫూర్తి జాషువా పిరదౌసి నుండి వచ్చిందని తెలిపారు. జాషువా పురస్కారం ఇవ్వటం తన జీవితంలో అత్యంత గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. తొలుత జాషువా విగ్రహానికి వక్తలు, సాహితీవేత్తలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జాషువా విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎన్.కాళిదాసు ప్రసంగించారు. ప్రముఖ సాహితీ వేత్తలు, పాపినేని శివశంకర్, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

కోలాటం ప్రదర్శిస్తున్న చిన్నారులు

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుతో చిన్నారులు

అభ్యుదయ గీతాలు ఆలపిస్తున్న పిఎన్ఎం కళాకారులు

జాషువా గేయాలు ఆలపిస్తున్న లెనినా, పివి రమణ

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కార్యక్రమంలో తొలుత ప్రజానాట్యమండలి కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృ తిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమో రియల్ స్కూల్ విద్యార్థులు పాడు దమా స్వేచ్ఛా గీతం- ఎగరేయుదమా జాతి పతాకం గేయానికి నృత్యరూపం ప్రదర్శించారు. కాజా గ్రామానికి చెందిన చిన్నారుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రజానాట్యమండలి సీనియర్ గాయకులు జగన్, ప్రజాగాయకుడు పివి.రమణ, లెనినా అభ్యుదయ, జాషువా గేయాలు ఆలపించారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, శ్రీనివాసరావు, నాయకులు లూథర్‌పాల్ పాల్గొన్నారు.

హాజరైన వారు

జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

బాధితులకు సాయం అందించాలని వినతి

ప్రజాశక్తి - పెదకాకాని

అధికవర్షాలకు పెదకాకాని సుందరయ్య కాలనీ వాసుల గృహాలు నీటమునిగి కోలుకోలేని నష్టం చోటు చేసుకుందని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజి తెలిపారు. శుక్రవారం పెదకాకాని తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రకటించిన సాయం బాధితులందరికీ అందలేదని, తక్షణం అందేలా చూడాలని జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శివాజి మాట్లాడారు. ఒక్కసారిగా వర్షం నీరు సుందరయ్య కాలనీలో కి రావడం వలన కట్టుబట్టలతో కాలనీ వాసులు పునరావాస కేంద్రాలకు తరలి వచ్చారన్నారు. నీళ్లు తగ్గి ఇళ్లకు చేరిన వారికి నీటమునిగి మరమ్మతులకు కూడా ఉపయోగపడని వస్తువులు, ఇళ్లలో మేట వేసిన బురద దర్శనమిచ్చామన్నారు. పునరావాస కేంద్రాల్లో అధికారులు స్పందించి ఆహారం, మంచినీరుఅ ందజేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర సహకారంలో రెవెన్యూ అధికారులు కుటుంబానికి 25కేజీల బియ్యం, ఐదు రకాల నిత్యావసరాలు అందజేశారని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూర్తి స్థాయిలో బాధితులను ఆదుకుంటామని చెప్పారని తెలిపారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన సాయం రూ.10వేలు బాధితులు అందరికీ అందలేదని, ప్రతి ఒక్కరికీ పరిహారం అందజేయాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి బాబురావు, బురదగుంట సాంబయ్య, సుందరయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న నాయకులు

దేవాలయ భూముల సాగుదార్లకు కౌలు గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి- మేడికొండూరు

దేవాలయ భూ ములు సాగు చేసే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం నాయకులు బొట్ల రామకృష్ణ అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు వ్యవసాయ పెట్టబడి ఇవ్వాలని కోరుతూ శుక్రవారం మందపాడు గ్రామ సచివాలయంలో నాయకులు కొరివి కృష్ణ, కౌలు రైతులు కార్యదర్శి సయ్యద్ బాషాకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతు మందపాడు దేవాలయ భూములను 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న కౌలు రైతులకు పంట రుణాలు, నష్టపరిహారం, ఇన్‌పుట్‌సబ్సిడీ అందకపోవడం బాధాకరమన్నారు. దేవాలయ భూములు వెబ్ లాండ్లఓ లేవని అధికారులు తిరస్కరిస్తున్నారని, వీరందరూ సన్నా, చిన్నకారు రైతులని వీరికి వ్యవసాయ రైతు ధ్రువపత్రం ఎమ్మార్వో ఆఫీస్ నుండి తీసుకునేటట్లు అవకాశం కల్పించాలని కోరారు.

జాబ్‌మేళాలో 67 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి -గుంటూరు

జాబ్‌మేళాలో 67మంది ఉద్యోగాలు సాధించారని గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పిన్నింటి ప్రణయ్ తెలిపారు. శుక్రవారం గుంటూరు ఈస్ట్ స్కిల్ హబ్‌లో ఎన్ఎసి, సిడాప్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాలో ఫికెర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మాస్టర్ మైండ్, జి పే, ఇన్నోవోసోర్సు, పీనీర్ ఆటోమోటీవ్స్ లిమిటెడ్, వే టు న్యూస్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. మొత్తం 140 మంది నిరుద్యోగులు హాజరవ్వగా 68మంది కొలువులు సాధించారని ప్రణయ్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎసి ఎడి వి నరసింహారావు, జిల్లా ఉపాధి అధికారి కె రఘుకుమార్, ఎపిఎస్ఎస్‌డిసి అడిషనల్ మేనేజర్ విసిహెచ్ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు. కొలువులు సాధించిన విద్యార్థులను వీరు అభినందించారు.

కత్తెర సురేష్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సేవకు ప్రతిరూపం డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ అని టిడిపి నాయకులు, 'మాస్' వ్యవస్థాపక అధ్యక్షులు సుద్ధపల్లి నాగరాజు అన్నారు. హార్వెస్ట్ ఇండియా అధినేత, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఎస్ఎన్ఆర్ టీం ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అంగలకుదురులోని స్వధార్ హోమ్‌లో కేక్ కట్ చేసిన అనంతరం అన్నదానం నిర్వహించారు. తెనాలి రైల్వేస్టేషన్ సమీపంలోని శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త సేవా బృందం వద్ద అన్నదానం, కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనకున్న దాంట్లో పేదలకు అనాథలకు, వితంతువులకు, వృద్ధులకు సురేష్ కుమార్ సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. సురేష్ కుమార్ తనయుడు డాక్టర్ డేవిడ్ యశ్వంత్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాగరాజు, ఎస్ఎన్ఆర్ టీం, కెఎస్‌కె టీమ్‌ను అభినందించారు. కొమ్ము రాయల్, అత్తోట శ్యామ్, నలుకుర్తి రమేష్, పిడపర్తి రవి, రావురి సతీష్, మేకల సురేష్ సంపత్, మైల భాను, జ్యోతుల బాబి పాల్గొన్నారు.

జె. హరిబాబును సత్కరిస్తున్న సిబ్బంది

విద్యుత్ అధికారి హరిబాబుకు సత్కారం

ప్రజాశక్తి- మాచర్ల

విధి నిర్వహణలో సేవలు, అవార్డులు పొంది వినియోగదారుల మన్నలను పొందిన మాచర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. హరిబాబు బదిలీ అవ్వటంతో శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. మాచర్ల విద్యుత్ శాఖ కార్యాలయ పరిధి అధికారులు మర్యాదపూర్వకంగా హరిబాబును కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ ఓ పి. సందీప్ కుమార్ ఈఆర్ఓ (పిడుగురాళ్ల), ఏ ఏ ఓ చంద్రశేఖర్, (మాచర్ల ఈ ఆర్ ఓ) జే ఏ ఓ . కె. ఆశీర్వాదం, (ఈ ఆర్ ఓ దాచేపల్లి), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. వీరేశ్వర రావు, ఏ ఈ భగవాన్, ఏఈ దండా. నాగేశ్వరావు సబ్ ఇంజనీర్ వసంత లక్ష్మి, సబ్ ఇంజనీర్ ఓ ఎస్ డి గురజాల శ్రీశైలం ఈ ఆర్ ఓ సిబ్బంది పాల్గొన్నారు . కాగా జె. హరిబాబు సి ఆర్ ఆర్ డి ఏ టెక్నికల్ అండ్ కన్స్ట్రక్షన్ ఈఈగా బదిలీ జరిగింది.

మహిళలు రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ప్రతి మహిళ రక్షణ చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు.మండలంలోని మండల పరిషతు కార్యాలయంలో శుక్రవారం డిబిఆర్సి ఏరియా కో ఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షతన జరిగిన మహిళా హక్కుల రక్షణ చట్టాలపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నప్ప మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు మొదటి నుంచి విద్యాబుద్ధులు నేర్పించే విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వారి అభివద్ధికి తల్లిదండ్రులు ప్రధాన భూమిక పోషించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు కోటమ్మ, శ్వేత, ఝాన్సీ లు మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకమైన చట్టాలు ఉన్నాయని వాటిని తెలుసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సమాజంలో బాల్య వివాహాలు నిరోధించేందుకు చట్టం, అక్రమ రవాణా చట్టం, పని ప్రదేశంలో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటే చర్యలు తీసుకునే చట్టాలున్నాయని, లైంగిక వేధింపుల చట్టం, గృహహింస, దిశ చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్ వైజరు అనంత లక్ష్మీ, ఏపిఎం బాలస్వామి,జయలక్ష్మి పాల్గొన్నారు.

ఆదాయపు పన్నుపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ విజయవాడ, అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ ఆదేశాల మేరకు నరసరావుపేట లోని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ శాఖ నందు పల్నాడు జిల్లాలోని 59 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల వారికి ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్ ఫైలింగ్ పైన అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. సదస్సుకు జిల్లా సహకార శాఖ అధికారి ఎం. వెంకటరమణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.రామశాస్త్రి ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ వార్డ్-1 నరసరావుపేట మాట్లాడుతూ ఎస్.ఈ.సి 80పి కింద సహకార సంఘాలకు ఆదాయ పన్ను రాయితీ రావాలంటే నిర్ణీత గడువులోగా రిటర్న్స్ ఫైల్ చేయాలని మరియు ఆర్థిక లావాదేవీలు పరిధిపై అవగాహన కల్పించారు. ఆదాయ పన్ను దాఖలు చేయుటలో గడువు దాటిన ఎడల సెక్షన్ 80పి కింద రాయితీ వర్తించదన్నారు. ఆదాయపు పన్ను శాఖ కార్యాలయం నుండి వచ్చిన తాఖీదులకు స్పందించి సమాధానం ఇవ్వాలన్నారు. ఆదాయపు పన్ను శాఖ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రూ.2 లక్షలకు మించి నగదు రూపంలో రసీదులు తీసుకోరాదన్నారు. అలా చేస్తే వారి నుండి టిడిఎస్ వసూలు చేస్తామన్నారు. సదస్సులో జిల్లా సహకార శాఖ ఆడిట్ అధికారి డి.శ్రీనివాసరావు, ఆదాయపన్ను శాఖ సూపర్నెంట్ షేక్ అమానుల్లా, నరసరావుపేట జిడిసిసి బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎస్.రమాదేవి సహకార సంఘాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 43,863
మిర్చి ఎగుమతి	: 45,875
మిర్చి నిల్వ	: 20,466

మిర్చి ధరలు

రూపాయలలో

334	8,000 - 16,800
నెం.5	9,000 - 14,500
273	11,500 - 14,000
341	9,000 - 17,000
4884	12,000 - 12,000
సూపర్ 10	17,000 - 17,000
నాన్ ఎసి	
తేజ	8,000 - 18,600
బడిగి	9,000 - 15,000
దేవనూరు డీలక్స్	9,000 - 15,500
తాలుకాయలు	5,000 - 11,500
ఎసి	
334	9,500 - 16,000
నెం.5	14,000 - 14,000
341	9,000 - 16,500
4884	12,000 - 12,500
తేజ	8,800 - 18,800
బడిగి	8,500 - 16,500
దేవనూరు డీలక్స్	9,500 - 16,200
తాలుకాయలు	6,000 - 10,500

NOTICE

IN THE COURT OF THE V ADDL. DIST. JUDGE :: GUNTUR

M.V.O.P No. 1401 / 2021

Between :

Marrivada Padmavathi@Padma ....Petitioner

And

S.Sathish Kumar and Others. ... Respondents

To,

R-1:S. Sathish Kumar, S/o.Sankara, 77, 1st Main, St. Cross, M.S. L/D, Jaraganhalli, Yelachenahalli, JP Nagar, Banglore-560078.

(Owner of the INNOVA Crysta Car bearing registration No. KA 05 AK 4156 Car KA 05 AK 4156)

R-3: Surya Kumar. C. S/o. Chandra Shekaran, #32, Janatha Colony, Mohare School Down, Horamavu Agra, Horamavu Post, Bangalore North, BANGALORE-560043

(Driver of the Car KA 05 KA 4156)

పై నెంబరు O.P.ని పిటీషనర్ యాక్సిడెంటులో తనకు కలిగిన దెబ్బలకు నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో 1&3వ రెస్పాండెంట్లు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు **ది:28-10-2024** కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున **ఉ.గం.10-30 ని.**లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:28-10-2024

కె. శివ ప్రసాద్, పిటీషనర్ తరఫు అడ్వకేట్,

గుంటూరు, సెల్: 9848119447

In The Court of The Senior Civil Judge : Kandukur

I.A.No. 897/2023

O.S.No. 137/2016

Kallu Chinnapa Reddy and others - Petitioners / Plaintiffs

Vs

Kallu Chirra Reddy and others - Respondents/ Defendants

To,

R15. **Yeruva Narayanamma,** W/o **Narayana Reddy,** D/o **Zaddu Koti Reddy,** R/o Indira Nagar, Sattenapalli Road, Oppsite Government School, Near YSR Statue, Narasaraopeta Town & Mandal, Gntur Dist. A.P.

పై నంబరున పిటీషనర్స్ / వాదులు మీ మీద పిటీషను పరిహారముల నిమిత్తం పిటీషన్ (Under Order 1, Rule 10(2) and Section 151 of C.P.C.) దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తే04-10-2024ది** కి వాయిదా వేసియున్నారు. వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 04-10-2024

కందుకూరు.

వై. సాంబశివరావు

పిటీషనర్స్ / వాదులు తరపు అడ్వకేట్

కందుకూరు.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఐ.పి. 35/2022

బిట్వీన్ :

Vellaturi Venkateswarlu .... పిటీషనర్

ఎదిరి

Guude Ramesh and others .... రెస్పాండెంట్స్

To,

R8 : Thatta Mahesh, S/o Sambasiva Rao, D.No. 21-21-4, Ramalingeswara Pet, Tenali.

పై నెంబరులో పిటీషనర్ మీపై సదరు కోర్టులో ఇన్‌సాల్వెంట్ పిటీషన్ దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది.15-10-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 15-10-2024

శ్రీ సిహెచ్.మైఖేల్

పిటీషనర్ తరపు అడ్వకేట్, తెనాలి.

సెల్ నెం. 98487 69420

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి, చిలకలూరిపేట కోర్టులో

ఓ.యస్.నెం. 143/2023

బిట్వీన్ :

వల్లభనేని వీరాంజనేయులు తండ్రి : సుబ్బారావు, నాదెండ్ల గ్రామం, మరియు మండలం, పల్నాడుజిల్లా. ....వాది

ఎదిరి

పిట్టల దుర్గారావు, తండ్రి : సుబ్బారావు, బిజినెస్, నాదెండ్ల గ్రామం మరియు మండలం, పల్నాడుజిల్లా. .... ప్రతివాది

పై నెంబరు గల దావా నందు మీరు ప్రతివాది అయివున్నారు. మీకు శ్రీ కోర్టునుండి దావా సమనులు ఎన్ని పర్యాయములు పంపిననూ బుద్ధిపూర్వకంగానే తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. అందువలన సదరు దావా ది. 17-10-2024న వాయిదా అయివున్నదని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరచటమైనది. సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టునకు స్వయంగా గానీ, లేదా మీ వకీలు ద్వారా గాని హాజరయి మీకు గల ఆక్షేపణలను తెలియపరచ వలయును. లేనిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

వాయిదాతేది : 17-10-2024

ఇట్లు

జి.జయప్రకాశ్,

బి.రాజేష్,

వాది తరపు న్యాయవాదులు,

నరసరావుపేట.

గ్రామపంచాయతీ కార్యాలయం, అమరావతి

ఆర్.ఓ.సి. నెం. 4/2024 **తేది : 27-9-2024**

బహిరంగ వేలం ప్రకటన

పల్నాడుజిల్లా, అమరావతి మండలం, అమరావతి గ్రామపంచాయతీనకు సంబంధించి దుకాణముల సముదాయము (షాపింగ్ కాంప్లెక్స్) మరియు కూరగాయల మార్కెట్ నందు అమరావతి గుంటూరు ఆర్ అండ్ బి రోడ్డు తూర్పువైపు ఫేసింగ్‌లో గల వరుసగా షాపులకు ఉత్తరం, దక్షిణం వైపు వరుసగా షాపులకు ధరావత్తు రూ.5000/- చెల్లించవలెను. ప్రతిషాపుకు నెలవారీ అద్దె పై, ది. 31-8-2025 వరకు లీజు ఇచ్చుటకు ది. 5-10-2024వ తేదీ ఉదయం 11-00 గం.లకు అమరావతి గ్రామపంచాయతీ కార్యాలయం నందు బహిరంగ వేలము జరుపబడును. గ్రామపంచాయతీ వారి షరతులకు లోబడి సదరు షాపులను పాట పాడుకొనుటకు పాల్గొనవలెను. పూర్తి వివరములకు ఆఫీసు పనిచేయు వేళల యందు పంచాయతీ కార్యదర్శి గారి నుండి గానీ, లేదా వారి అనుమతి పొందిన వారి వద్ద నుండి గానీ తెలుసుకొనవచ్చును.

నోట్ : షరతులు వర్తిస్తాయి.

సం/- పి.ఎస్.నాగరాజు

పంచాయతీ కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

అమరావతి గ్రామపంచాయతీ.

సెల్ నెం : **98480 73113**

నష్టపరిహారం దక్కని రైతు ఆగ్రహం

ప్రజాశక్తి - అచ్చంపేట

నష్టపరిహారం నమోదులో తమకు అన్యాయం జరిగిందని మండలంలోని రుద్రవరం, ఓర్వకల్లు గ్రామాల రైతులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వరి రైతుల వివరాల నమోదులో రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించారని బాధిత రైతులైన కె.బ్రహ్మరాజు, పి.రత్తయ్య, వీరయ్య, వసంతరావు, వెంకటేశ్వర్లు, ఎ.రోశయ్య తదితర 46 మంది ధర్నా చేశారు. ముంపుకు గురైన పంట పొలాల గురించి వివరాలు తెలిపినా రుద్రవరం వీఆర్వో నరసింహారెడ్డి నమోదు చేయలేదని వాపోయారు. 46 మంది రైతులకు చెందిన సుమారు 80 ఎకరాలు వాగునీటి ఉధృతికి ముంపుబారిన పడిందని చెప్పారు. మండలంలో 473 రైతులకు చెందిన 495 ఎకరాల ముంపునకు గురైనట్లు ఇటీవల పరిహారం రైతుల ఖాతాల్లో వేశారని, తమ పేర్లు లేకపోవడంపై వీఆర్వోను ప్రశ్నించగా వ్యవసాయ అధికారులు నమోదు చేయలేదంటున్నారని చెప్పారు. తమకు న్యాయం చేయాలని తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు.

అమరావతిలో హెరిటేజ్ వాక్

ప్రజాశక్తి - అమరావతి

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని వారసత్వ నగరమైన అమరావతిలో శుక్రవారం హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సత్తెనపల్లి ఆర్డీవో మురళీకృష్ణ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ అమరావతిని, నాగార్జునకొండను యునెస్కో జాబితాలో గుర్తించే విధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక మ్యూజియం సెంటర్లో మానవహారంగా ఏర్పడ్డారు. మండల ప్రత్యేకాధికారి రాజగోపాల్, తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో పార్వతి, ఎంఈఓ శివబాబు, అమరావతి ఈవో నాగరాజు, స్కూల్ హెచ్‌ఎం ఆంజనేయులు, ఈఓపిఆర్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు మండాది విద్యార్థి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఈనెల 23వ తేదీన బాపట్ల జిల్లాలోని మండల కేంద్రమైన పిట్లవానిపాలెం జెడ్‌పి పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి గుంటూరు జిల్లా సాఫ్ట్‌బాల్ అండర్-19 పోటీల్లో మాచర్ల మండలం మండాది జెడ్‌పి పాఠశాల విద్యార్థి టి.వీరాంజనేయులు (10వ తరగతి) ప్రతిభ చూపినట్లు హెచ్‌ఎం నాగరాజకుమారి తెలిపారు. పోటీల్లో 150 మంది పాల్గొనగా ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు తమ విద్యార్థి ఎంపికైనట్లు తెలిపారు. వీరాంజనేయులను పిఇటి బి.వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

గుండ్లకమ్మపై రూ.15.83 కోట్లతో బ్రిడ్జికి శంకుస్థాపన

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని అందుగుల కొత్తపాలెం వద్ద గుడ్లకమ్మ నదిపై హైలెవెల్ బ్రిడ్జికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎంపి మాట్లాడుతూ ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పి.ఎం.జి.ఎస్.వై) పథకం ద్వారా నియోజకవర్గంలో 700 కిలోమీటర్ల రోడ్లు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ పథకం ద్వారా 60 శాతం కేంద్ర ప్రభుత్వం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులతో పనులు చేస్తారని చెప్పారు. వినుకొండ-గుంటూరు జాతీయ రహదారి విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అందుకుల కొత్తపాలెం, నాగిరెడ్డిపల్లి మధ్య గుండ్లకమ్మపై హై లెవెల్ బ్రిడ్జిని పీఎంఈజీఎస్ పథకం ద్వారా రూ.15.83 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. పువ్వాడ, గోకనకొండ వద్ద గుండ్లకమ్మ నదిపై మరో హై లెవెల్ బ్రిడ్జికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. నదిపై త్వరలో చెక్ డ్యామ్‌లు నిర్మించి రైతులకు సాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఉపాధి హామీద్వారా సిసి రోడ్లు డ్రెయినేజీల నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూర య్యాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం.మల్లికార్జునరావు, జనసేన నాయకులు శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి జె.రామయ్య సుబ్బులు, టిడిపి నాయకులు వి.పేరయ్య, ఎం.సుబ్బారావు, జి.ఆంజనేయులు, ఎం.ఆంజనేయులు, జి.బాబు పాల్గొన్నారు.

సాంస్కృతిక విప్లవకారుడు గుర్రం జాషువా

ప్రజాశక్తి - అమరావతి

సాంస్కృతిక విప్లవకారుడు గుర్రం జాషువా అని యుటిఎఫ్ సీనియర్ నాయకులు జి.కోటేశ్వరరావు అన్నారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక తల్లం బ్రహ్మయ్య స్మారక భవన్‌లో జాషువా జయంతి సభ శుక్రవారం నిర్వహించారు. సభకు సయ్యద్ మొహిద్దీన్‌వలి అధ్యక్షత వహించగా కోటేశ్వరరావు మాట్లాడుతూ జాషువా చిన్నతనంలోనే అవమానాలు ఎదుర్కొన్నారని, కులాధిపత్యాన్ని కలంతో ఎదిరించారని చెప్పారు. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ నేటికీ కొనసాగుతున్న కుల వివక్షను ఎదిరించాలని, అందుకుగాను జాషువా రచనలను యువత అధ్యయనం చేయాలని అన్నారు. ఏదో ఒక రూపంలో కుల, మత కుమ్ములాటలను రాజకీయ స్వార్థం కోసం ఉపయోగించుకునే తీరును అడ్డుకోవాలని, ప్రజలకు సంబంధించిన అంశాలపై పాలకులు దృష్టి పెట్టాలని కోరారు. తొలుత జాషువా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. టి.సూరిబాబు, డి.ప్రసాద్, ఎం.సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరాజు, సిహెచ్ మురారి, టి.ప్రదీప్ పాల్గొన్నారు.

రేపు గుర్రం జాషువా గృహ సందర్శన యాత్ర

ప్రజాశక్తి - వినుకొండ

మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామైన వినుకొండ సమీపానగల చాట్రగడ్డపాడులోని ఇంటికి ఆదివారం సందర్శన యాత్ర నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు కేజే.రమేష్ శుక్రవారం తెలిపారు. యాత్రలో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ సి.భవానీదేవి, ప్రధాన కార్యదర్శి సిహెచ్.ప్రకాష్, కార్యదర్శి ఎస్‌ఎం.సుభాని, కోశాధికారి నానా, ఉపాధ్యక్షులు బి.ఉమామహేశ్వరరెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎస్.వశిష్ట, ఇతర రచయితలు పాల్గొంటారని తెలిపారు. జాషువా రచనలతో ఒక గ్రంథాలయాన్ని నెలకొల్పి, జాషువా స్మారక మందిరం, కవి స్మృతి చిహ్నం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆశయంతో ఈ యాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు.

ట్రాఫిక్‌పై ఎస్ఐ దృష్టి.. కనిపిస్తున్న మార్పు..

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణాన్ని ఎన్నో ఏళ్లుగా ట్రాఫిక్ సమస్య పట్టి పీడిస్తోంది. అధికారులు దానిపై దృష్టి సారించినా తాత్కలికంగా మెరుగుపడి కొంత కాలానికి యథతథంగానే పరిస్థితి మరుతోంది. ఈ నేపథ్యంలో పట్టణానికి కొత్తగా వచ్చిన ఎస్ఐ సంధ్యారాణి నాలుగు రోజులుగా ట్రాఫిక్‌పై దృష్టి సారించటంతో అంబేద్కర్ సెంటర్‌లో రహదారులు విశాలంగా కనిపిస్తున్నాయి. సెంటర్ చుట్టు చిరువ్యాపారులు రహదారులపైకి వచ్చి వ్యాపారం చేస్తుండటంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. గతంలో పని చేసిన అధికారులు చిరువ్యాపారులను పిలిచి వారికి మార్జిన్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కల్పించవద్దని హెచ్చరించినా పరిస్థితిలో మార్పులేదు. పట్టణంలో ప్రధాన కూడలి అంబేద్కర్ సెంటర్. చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే ఆటోలు, బస్సులు ఇక్కడ నుండి వేర్వేరు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు అంబేద్కర్ సెంటర్ బస్ స్టాప్, ఆటో స్టాప్‌గా మారింది. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. ఈ ప్రాంతంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరగటం, పలువురు ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ చిక్కులు ఇప్పుడైనా తొలగుతాయని ప్రజలు ఆశగా చూస్తున్నారు.

అన్నంలో పురుగులు.. చదువు సరిగా చెప్పరు..

ఎమ్మెల్యే ఎదుట వంకాయలపాడు గురుకుల విద్యార్థుల ఆవేదన

భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గురుకుల విద్యార్థులు ఇటీవల హాస్టల్ నుండి పారిపోయిన నేపథ్యంలో మండలంలోని వంకాయలపాడులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడగా అన్నంలో పురుగులు ఉంటున్నాయని, తాగునీరు సరిగా ఇవ్వడంలేదని, మరుగుదొడ్లు శుభ్రం చేయిస్తున్నారని ఎమ్మెల్యే ఎదుట పిల్లలు వాపోయారు. బల్లలు, ఫర్నీచర్ లేదని, ఆటలు ఆడుకోవడానికి మైదానం లేదని, చదువు కూడా సరిగా చెప్పడం లేదని అన్నారు. అనంతరం హాస్టల్లోని భోజనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని స్పష్టం చేశారు. సమస్యలను నెలరోజుల్లో పరిష్కరించకుంటే చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు. ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపాల్ ప్రభుత్వం కేటాయించిన క్వార్టర్స్‌లోనే ఉండి విద్యార్థుల సంరక్షణ చూడాలని ఆదేశించారు.

ఆస్పత్రిని ప్రారంభించాలి : సిపిఎం

ప్రజాశక్తి - వినుకొండ : మండలంలోని విఠంరాజుపల్లిలో నిర్మించిన వైయస్సార్ క్లినిక్ సబ్ సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని సిపిఎం నాయకులు కె.హనుమంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సబ్ సెంటర్‌ను మండల ఆస్పత్రిగా మార్చాలని కోరుతూ శుక్రవారం ఏనుగుపాలెం పీహెచ్సీ వైద్యులు రామానాయక్, రాజశేఖర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతరెడ్డి మాట్లాడుతూ విఠంరాజు పల్లిలో నాలుగేళ్ల క్రితం వైసిపి ప్రభుత్వం ఆసుపత్రి స్థలంలో సచివాలయ నిర్మాణం చేపడితే కోర్టును ఆశ్రయించగా స్టే ఇచ్చినట్లు చెప్పారు. ఈ సబ్‌సెంటర్‌ను మండల ఆస్పత్రిగా మార్చడం వల్ల మండలంలోని తిమ్మాయపాలెం, బ్రాహ్మణపల్లి, చీకటిగలపాలెం, కుమ్మరిపాలెం, ఉప్పరపాలెం, భారతపురం, నడిగడ్డ, దొండపాడు, పానకాలపాలెం గ్రామాల ప్రజలకు ఆస్పత్రి అందుబాటులో ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటప్పయ్య, పి.వెంకటేశ్వర్లు, ఆర్.యోగమ్మ, సుధాకర్‌రెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో జిఆర్‌సిఆర్‌కె శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జెడ్‌పి పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో పెదకూరపాడు జిఆర్‌సిఆర్‌కె శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ, షటిల్ క్రీడల్లో ప్రతిభ చాటి నియోజకవర్గ జట్టుకు ఎంపికయ్యారు. షట్టిల్, కబడ్డీ, వాలీబాల్ అండర్-14, అండర్17 బాలబాలికల జట్లలో పలువురు స్థానం దక్కించుకున్నారు. ఎంపికైన వారిని డైరెక్టర్ గుత్తా కవిత రాములు అభినందించారు.

గుంటూరును క్లీన్ సిటీగా మారుస్తాం : కేంద్ర మంత్రి పెమ్మసాని

పశ్చిమ నియోజకవర్గలోని వార్డుల్లో పరిశీలన

నిర్ణీత సమయంలో పారిశుధ్య పనులు పూర్తి కావాలి

పనిచేయని వారిపై కఠిన చర్యలకు ఎంపి ఆదేశాలు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని పశ్చిమ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ శుక్రవారం ఎమ్మెల్యే గల్లా మాధవి తో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. మున్సిపల్ అధికారులపై తీరుపై అగ్రహారం వ్యక్తం చేశారు. పబ్లిక్ హెల్త్ లో ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారు. సరిపడా సిబ్బంది ఉంటే పారిశుధ్య పనులు ఎందుకు జరగడం లేదు. పని చేయని వారిపై ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని జిఎంసి అధికారులను ప్రశ్నించారు. చెప్పిన పని చేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పెమ్మసాని తెలిపారు. 25, 28వ డివిజన్‌లోని చుట్టుగుంట, ఏటి అగ్రహారం, చంద్ర బానుడి గుంట, జోసఫ్ నగర్ తదితర ప్రాంతాలతో పాటు లక్ష్మీ నగర్ – నల్లపాడు రోడ్డు లోని డ్రైన్ సమస్యలను పరిశీలించారు. చుట్టుగుంట రైతు బజార్ సమీపంలోని సజావుగా సాగని డ్రెయిన్లను పరిశీలించి స్థానికుల సమస్యలను పెమ్మసాని అడిగి తెలుసుకున్నారు. సైడ్ కాలువలు విస్తరించని కారణంగా మురుగు పొంగి రోడ్లమీదకు చేరుతుందని ఏటి అగ్రహారం స్థానికులు పెమ్మసానికి వివరించారు. జోసఫ్ నగర్ లో సైడ్ కాలువల సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై సంబంధిత అధికారులను వివరణ కోరగా ప్రస్తుతం ఉన్న 24 అడుగుల రోడ్డును మాస్టర్ ప్లాన్ లో ఉన్న విధంగా 60 అడుగుల రోడ్డుగా పెంచే అవకాశం ఉందని చెప్పారు. అయితే కౌన్సిల్ నుంచి ఆమోదం పొందాల్సి ఉంటుందని కార్పొరేషన్ అధికారులు పెమ్మసానికి వివరించారు. చంద్రబాబు కుంట సమీపంలో ఇటీవల పొంగి నీటి మునిగిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. భారీ వర్షం కురిసిన ప్రతిసారీ సమీపంలోని నాలుగు కాలనీలు ముంపునకు గురవుతున్నాయని స్థానికులు పెమ్మసాని దృష్టికి తీసుకువెళ్లారు. కాగా సమస్యకు పరిష్కారం దిశగా సి ఎస్ ఆర్ ఫండ్ లేదా అమృత్ పథకం కింద ఆ ప్రాజెక్టును చేర్చి త్వరగా ప్రక్రియను ప్రారంభించాలని అధికారులకు పెమ్మసాని ఆదేశించారు. అనంతరం విలేకరులతో పెమ్మసాని మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదల వల్ల ఇళ్ళు నీట మునిగి ఎందరో అభాగ్యులు బాధపడ్డారని చెప్పారు. పలు ప్రాంతాలలో సైడ్ డ్రైన్లపై నిర్మాణాలు చేసిన కారణంగా మురుగు నీరు పారుదల లేదని చెప్పారు. లబ్ధిదారులకు నష్టపరిహారంతో పాటు ప్రత్యామ్నాయం చూపించిన

స్థానికులతో మాట్లాడుతున్న ఎంపి చంద్రశేఖర్

తరువాతే డ్రైన్ల నిర్మాణాలపై ముందుకు వెళ్లాల్సి ఉంటుందని పెమ్మసాని చెప్పారు.

మంత్రి ఆగ్రహం

స్థానిక జోసఫ్ నగర్, లక్ష్మీ నగర్, నల్లపాడు రోడ్డు వద్ద జరిగిన పరిశీలనలో భాగంగా కార్పొరేషన్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల సామర్థ్యాన్ని బట్టి పది రోజులు మొదలు మూడు నాలుగు వారాల్లో చెప్పిన పనులు పూర్తి కావాలని పెమ్మసాని స్పష్టం చేశారు. పనిచేయని ఉద్యోగులు, సిబ్బందిపై డిసిప్లినరీ యాక్షన్ కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మునిసిపల్, రెవెన్యూ అధికారులు ఒక టైం బాండ్ పెట్టుకొని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గల్లా మాధవి మాట్లాడుతూ ఇలాంటి దుర్భరమైన కాలనీలు నియోజకవర్గంలో చాలానే ఉన్నాయన్నారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను త్వరలో ప్రారంభిస్తామని, పశ్చిమ నియోజకవర్గాన్ని పచ్చని నియోజక వర్గంగా మార్చే బాధ్యత మేము తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిఎంసి టౌన్ ప్లానర్ రాంబాబు, టీపీఎస్ లక్ష్మణస్వామి, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, టీపీఎస్ లక్ష్మణస్వామి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎం రవి

జెండా ఆవిష్కరణలో నాయకులు

అసైన్డ్ రైతులకు కౌలు చెల్లించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి ప్రాంత అసైన్డ్ రైతులకు తక్షణమే కౌలు చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు తుళ్లూరు సిపిఎం శాఖ మహాసభ తీర్మానం చేసింది. సిఐడి కేసుల పేరుతో కాలయాపన చేయకుండా అసైన్ రైతులకు మూడు సంవత్సరాల నుండి పెండింగ్ ఉన్న వార్షిక కౌలును వెంటనే వారి అకౌంట్లో జమ చేయాలని, రాజధాని పరిధిలోని తుళ్లూరులో అన్న క్యాంటీన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, దళితుల స్మశానములో మెరకలు తోలించాలని, స్మశానానికి వేరే చోట స్థలం కేటాయించాలని, మహాసభ తీర్మానంలో పేర్కొంది. నాయకులు పి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన శాఖ మహాసభలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి ప్రసంగించారు. రాజధానిలో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని, యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరారు. రాజధానిలో పనులు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని, వారి ఉపాధి కోసం నర్సరీలు ప్రారంభించాలన్నారు. పదే పదే పారిశుధ్య కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్న సూపర్‌వైజర్‌లపై చర్యలు తీసుకోవాలన్నారు. మహాసభలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, నాయకులు పేరం బాబురావు, కుంభా వెంకటేశ్వర్లు, జె నవీన్ ప్రకాష్ పాల్గొన్నారు. తొలుత సిపిఎం పతాకాన్ని పార్టీ నాయకులు ఇ రాములు ఆవిష్కరించారు. సిపిఎం శాఖా కార్యదర్శిగా పేరం బాబురావు ఎన్నికయ్యారు.

దళితులకు శ్మశాన స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని సిపిఎం చిర్రావూరు గ్రామ శాఖ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరులో నాయకులు పి శంకరరావు అధ్యక్షతన నిర్వహించిన మహాసభలో ముందుగా జెండా ఆవిష్కరణ సిపిఎం నాయకులు జొన్నా శివశంకరరావు ఆవిష్కరించారు. దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత సుందరయ్య విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతు గ్రామంలో రైతాంగం మురుగు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని , ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం పంట కాలువలో పంట నీరుకు బదులు, మురుగునీరు ప్రవహించడం వలన పంట పొలాలలో మురుగునీరు చేరి,పంటలన్నీ దెబ్బతింటున్నాయని అన్నారు.కృష్ణానదికి వరదలు వచ్చే క్రమంలో గ్రామంలోని లంక భూములన్నీ ముంపుకు గురై రైతులు తీవ్రంగా పంటలు నష్టపోవలసి వస్తుందని వెంటనే ముంపు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం, గ్రామంలోని పశు వైద్యశాలకు డాక్టర్ని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల స్మశాన సమస్య ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండ ఉందని, వెంటనే దళితులకు స్మశాన స్థలం కేటాయించాలని అన్నారు. మహాసభలో సిపిఎం గ్రామ నాయకులు మేడూరి పాములు, పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, తాడే కోరు కొండయ్య,పల్లపాటి సుబ్బారావు, మేడూరి ఆదిలక్ష్మి పాల్గొన్నారు. శాఖ కార్యదర్శిగా బొప్పన గోపాల్ రావును మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పర్యాటక రంగంలో మెండుగా ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పర్యాటక రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉంటాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య సురేష్ కుమార్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలోని టూరిజం హాస్పిటల్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సురేష్ కుమార్ కేక్ కట్ చేసి విభాగం అధ్యాపకులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి ప్రతిభను వెలికి తీసినప్పుడే జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఇందులో విజేతలుగా ఎం. హైందవి, ఓ. మౌనిక ,కే. రోహిత్ లు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను పొందారు. ఈ వేడుకల్లో విభాగం అధిపతి డాక్టర్ పి. పూర్ణచంద్రరావు, అధ్యాపకులు డాక్టర్ రెహమాన్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ గీతాసోని ,డాక్టర్ రాజేష్,డాక్టర్ రాజీవ్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. సాయంత్రం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పర్యాటక దినోత్సవ రాష్ట్రస్థాయి వేడుకల్లో వర్సిటీ నుంచి టూరిజం విభాగాధిపతి డాక్టర్ పూర్ణచంద్రరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

గుర్రం జాషువా ఆదర్శనీయులు

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రగతిశీల భావజాలంతో సమసమాజం కోసం నిరంతరం పాటుపడిన గుర్రం జాషువా ఆదర్శనీయులని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి కొనియాడారు. జాషువా 129వ జయంతి సందర్భంగా తుళ్లూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కులాధిపత్యాన్ని తన కవితలతో ఎదిరించి, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన నవయుగ కవితా చక్రవర్తి జాషువా అని శ్లాఘించారు. జాషువా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జీవితంలో పేదరికం, అవమానాన్ని అనుభవించిన జాషువా ఉన్నతమైన రచనలతో భారతీయ సాహిత్యంలో చిరస్మరణ యమైన స్థానం సంపాదించుకున్నారని అన్నారు. అణిచివేతకు గురయ్యే వారి పట్ల అపారమైన సానుభూతితో కవితలు రాసిన కవి జాషువా అని అన్నారు. కార్యక్రమంలో రజక వత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాజధాని డివిజన్ కార్యదర్శి జొన్నకూటి నవీన్ ప్రకాష్ ,రాజధాని ఏరియా పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు కుంభా గోపిరాజు,వి బుజ్జి ,ఎన్ వీర్లంకమ్మ,రజిని, ఎం మేరీ, ఐద్వా రాజధాని డివిజన్ అధ్యక్షురాలు ఎల్ సుఖవేణి, సిఐటియు నాయకులు పేరం బాబురావు, పాబత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పివి రమణకు జాషువా పురస్కారం

ప్రజాశక్తి - గుంటూరు

జాషువా కల్చరల్ సెంటర్ కన్వీనర్, ప్రజా గాయకుడు పివి రమణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'కవి కోకిల జాషువా పురస్కారం- 2024'కు ఎంపిక చేసింది. శనివారం ఉదయం 10 గంటలకు విజయ వాడలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా రమణకు మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, సంస్కృతి సంస్థ వ్యవస్థాపకులు సర్రాజు బాలచందర్, జాషువా కల్చరల్ సెంటర్ అధ్యక్షులు, ఏసీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ పి.ముత్యం, ఎస్.బాలస్వామి, బీమ్ సేన సేవా నాయకులు ఎన్.నీలాంబరం, ఎస్‌బిఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అమరావతి సర్కిల్ నాయకులు ఎం.సునీల్, రంగం రాజేష్, లెనీనా, బి.నాగరాజు అభినందనలు తెలిపారు.

నేడు జాషువా జయంతి సభ

ప్రజాశక్తి - గుంటూరు

మహాకవి గుర్రం జాషువా జయంతి సభ శనివారం సాయంత్రం 4 గంటలకు అరండల్ పేటలోని మినీ అంబేద్కర్ హాలులో నిర్వహిస్తామని హైకోర్టు న్యాయవాది, సామాజిక న్యాయం కేంద్రం కన్వీనర్ వై.కె శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన వక్తగా ప్రముఖ కవి, రచయిత, సాహితీ విశ్లేషకులు జి.లక్ష్మీనరసయ్య హాజరవుతారని, అధ్యాపకులు డాక్టర్ సుధాకర్, బాస పత్రిక సంపాదకులు ఎన్‌జె.విద్యాసగర్, బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఎస్.మాల్యాద్రి, బిపి మండల స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు టి.కోటేశ్వరరావు, స్వతంత్ర బీసీ ఉద్యమం కో–కన్వీనర్ పివి రమణయ్య మాట్లాడతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళా బృందాలతో పాటలు, జాషువా పద్య పఠనం ఉంటుందని తెలిపారు.

నూతన సైకిళ్లను ఆవిష్కరించిన కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నరసరావుపేటలోని మహాత్మాగాంధీ హాస్పిటల్ అధినేత కారసాని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొన్న వారికి బహుమతులుగా నూతన సైకిళ్లను అందజేయనున్నారు. ఈ నూతన సైకిళ్లను కలెక్టర్ అరుణ్‌బాబు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 5కె రన్‌కు హాజరుకావాలన్నారు. రన్నింగ్ చేయడం వల్ల గుండెకు సంబంధించిన జబ్బులను నివారించవచ్చన్నారు.

పత్తి, మిర్చి పొలాల్లో యాజమాన్యంపై శిక్షణ

ప్రజాశక్తి - నాదెండ్ల

నాదెండ్ల గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం నరసరావుపేట ఆధ్వర్యంలో రైతులకు పత్తి, మిరప పంటలలో యాజమాన్య శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కోఆర్డినేటర్ ఎం.శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన-రాఫ్తార్ పథకం కింద పంటలలో మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ముఖ్యంగా పొటాషియం, కాంప్లెక్స్ ఎరువుల వాడకాలను విపులంగా తెలియజేశారు కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎ.హరిప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్.అనుపమ, గ్రామ ఉద్యాన సహాయకురాలు ఎస్.వేదవతి పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఈ నెల 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నరసరావుపేట, సత్తెనపల్లి రోడ్డులోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌లో ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ అధినేత డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య శిబిరంలో ప్రముఖ ఇంటర్‌నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కోట శబరిగిరీష్ గుండె సంబంధిత వ్యాధులకు ఉచితంగా ఇసిజి, 2డి ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. పల్నాడు పరిసర జిల్లాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నూతన ఎంపిడిఒ గా కృష్ణకుమారి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేట నూతన ఎంపిడిఓగా తోట వెంకటక్రిష్ణకుమారి ఉద్యోగ బాధ్యతలు శుక్రవారం చేపట్టారు. ఈమె గతంలో రొంపిచర్ల మండల ఎంపిడిఓగా పని చేశారు. నూతన ఎంపిడిఓను టిడిపి నాయకులు కొక్కెర గంగాధర్ యాదవ్, మాజీ ఎంపిపి కడియం కోటి సుబ్బారావు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

సామాజిక చైతన్యానికి ప్రతీక గుర్రం జాషువా సాహిత్యం

ప్రజాశక్తి - సత్తెనపల్లి

సామాజిక చైతన్యానికి ప్రతీక గుర్రం జాషువా సాహిత్యమని ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా నాయకులు పొట్టి సూర్యప్రకాశరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు సత్తెనపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రజానాట్యమండలి, పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సంయుక్తంగా స్థానిక పుతుంబాక భవన్‌లో జరిగిన సభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస్పృశ్యత, అంటరానితనం, వివక్షతకు గురైపోతున్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గుర్రం జాషువా అక్షరమే ఆయుధంగా చేసుకొని పోరాడారని అన్నారు. నేటికీ గుర్రం జాషువా జీవితం ఆదర్శనీయమని అన్నారు. ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.నాగేశ్వరరావు, ప్రజాసంఘాల నాయకులు ఎ.వీరబ్రహ్మం, కె.దుర్గారావు, కె.జగన్, సెగ్గె.వెంకటేశ్వరరావు, ఎ.వెంకటనారాయణ, సిహెచ్.ఆంజనేయులు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో..


క్రోసూరులో..

ప్రజాశక్తి - క్రోసూరు

ఆమంచి విజ్ఞానం కేంద్రంలో, ఆమంచి భవన్ కన్వీనర్ తిమ్మిశెట్టి హనుమంతరావు అధ్యక్షతన జాషువా జయంతిని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాకారుల ఐక్యవేదిక క్రోసూరు మండల అధ్యక్షులు బోళ్ళ.నరసింహారెడ్డి మాట్లాడుతూ సమాజంలో వున్న అసమానతలపై, రుగ్మతలపై తన కవిత్వం ద్వారా సమాజ మార్పుకు కృషి చేశారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి సమస్త దురాచారాలు పోవాలని, ప్రజలందరూ సమానంగా బ్రతకే సామ్యవాదం కావాలని కోరుకున్నారని అన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు చిలక ఏషియ్య, ఖమ్మంపాటి మల్లికార్జునరావు, మహిళా సంఘం నాయకురాలు, కెవిపిఎస్ అచ్చంపేట మండల కార్యదర్శి కత్తుల గోపికష్ణారెడ్డి, తంగెళ్ళ నరసింహారావులు పాల్గొన్నారు.

ఈవీఎంల గోదాముల్లో కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కట్టుదిట్టంగా భద్రపరచాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నరసరావుపేట, మార్కెట్ యార్డ్ కమిటీ కార్యాలయం గోదాములో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా కలెక్టర్ గోదాముకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు, తదితర అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. గోదాములో పార్లమెంటు నియోజకవర్గ, అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంలను వేరువేరుగా ఉంచిన షట్టర్ల తాళాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరచి లోపల ఉన్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదాములో ఈవీఎంలను చాలా జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. నిరంతరం గట్టి పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఈవీఎం గోదాముల నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెదకూరపాడు ఎస్ఐగా గిరిబాబు

ప్రజాశక్తి -పెదకూరపాడు

పెదకూరపాడు ఎస్ఐగా జి.గిరిబాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతను గతంలో తాడేపల్లి, అమర్తలూరు, ఈపూరు, వట్టిచెరుకూరు మండలాల్లో ఎస్ఐగా పని చేశారు.

కూలి రేట్లు పెంచాలి

ప్రజాశక్తి పెదకూరపాడు

పెదకూరపాడు సివిల్ సప్లయీస్ ముఠా కార్మికులకు కూలీ రేట్ల అగ్రిమెంట్ ఏరియర్స్‌తో కూడిన జీవోను వెంటనే విడుదల చేయాలని, రూటు ఆప్టిమేషన్ రద్దు చేయాలని, పెదకూరపాడు నియోజకవర్గ ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు డిమాండు చేశారు. పెదకూరపాడు సివిల్ సప్లై గూడెం కార్యాలయం వద్ద శుక్రవారం మోకాళ్ళపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు శుక్రవారం నరసరావుపేట డాక్టర్ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఆరుగురు లబ్ధిదారులకు రూ 5.90 లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు లేని వారికి వర్తించని వ్యాధులకు సైతం కార్పోరేట్ స్థాయి వైద్యం అందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలను అన్నివిధాలా ఆదుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి రొంపిచర్ల మండల అధ్యక్షులు పులుకూరి జగ్గయ్య, టిడిపి నాయకులు కపలవాయి విజయ్ కుమార్, శాఖమూరి రామ్మూర్తి, కందిమళ్ల అప్పయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చదలవాడ

అంగన్‌వాడీ కేంద్రాల్లో స్వచ్ఛతా హి సేవ

ప్రజాశక్తి - వినుకొండ

స్వచ్ఛతా హి సేవలో భాగంగా మండలంలోని అందుగుల కొత్తపాలెం, శివపురం, విఠం రాజుపల్లి, తిమ్మాయపాలెం, నాగులవరం, పిట్టంబండ గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన పౌష్టిక ఫుడ్ ఫెస్టివల్స్‌ను స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్‌రావు శుక్రవారం పరిశీలించారు. బాల సంజీవి, బాలాంమృతం, పాలు, గుడ్లు, బియ్యం, ఆయిల్, శనగ ముద్దలు, రాగి గారెలు, దోశలు, రాగిజావ బాలాంమృత లడ్డులు, సబ్జా పెసలు, శనగల మొలకలను పిల్లలకు పంచిపెట్టారు. గర్భిణీ స్త్రీలకూ వాటిని అందజేశారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పంచాయతీ సెక్రెటరీ, ఏఎన్ఎంలు ర్యాలీ నిర్వహించారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

ప్రజాశక్తి - అమరావతి

ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పర్యావరణానికి కాపాడాలని బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పిట్టా రాణి ఇందిరా ప్రియదర్శిని అన్నారు. అమరావతిలో ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో స్వభావ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత, స్వచ్ఛత ఈ-సేవపై విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు బి.దేవయాని, పి.స్వాతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

కాలుష్య రహిత గ్రామాలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాకతీయ విద్యా సంస్థల కరస్పాండెంట్ డైరెక్టర్ దీవి లలితబాబు, ప్రిన్సిపల్ ఎ.అశోక్ అన్నారు. ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సౌజన్యంతో జనచైతన్య సమితి కార్యదర్శి అన్నవరపు స్టాలిన్‌బాబు ఆధ్వర్యంలో పెదకూరపాడులోని కాకతీయ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు షేక్ కరీం, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, దాసరి విజయబెన్నిబాబు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో నేడు జాబ్‌మేళ

ప్రజాశక్తి - క్రోసూరు

ఎపి స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, క్రోసూరులో శనివారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.వెంకట రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అపెక్స్ సొల్యూషన్, ఫాల్కన్ సెక్యూరిటీ సర్వీస్, భారత్ ఫైనాన్సియల్ ఎన్క్యుజన్, ఐలా అగ్రి సర్వీసెస్, మాస్టర్ మైండ్స్, శ్రీ విజయబయో ఫర్టిలైసర్ వంటి పలు రకాల కంపెనీలు రానున్నట్లు పేర్కొన్నారు. 35 ఏళ్లలోపు వారు ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, ఎంబిఎ, బిటెక్, బిఎస్సీ కంప్యూటర్స్ కోర్సుల అభ్యర్థులు హాజరుకావచ్చని పేర్కొన్నారు. వివరాలకు 9494986164, 8074393466 ఫోన్‌నెంబర్లను సంప్రదించాలని కోరారు.

పరిష్కారానికి నోచని సిఆర్‌డిఎ గ్రీవెన్స్ డే సమస్యలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో ప్రతి శుక్రవారమూ నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌డేపై రైతులు, రైతు కూలీలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కార వేదికగా నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌డేలో సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి.సూర్యసాయిప్రవీణ్‌చంద్, డిప్యూటీ కలెక్టర్లు, డీసీడీఓ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు. గ్రీవెన్స్ డేకు రాజధాని పరిధిలోని పలు గ్రామాల నుంచి రైతులు, రైతు కూలీలు, అసైన్డ్ రైతులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. తమ సమస్యలను విన్నవించుకుంటూ అర్జీలు అందజేస్తున్నప్పటికీ పరిష్కార దిశగా అడుగులు పడడం లేదని అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులకు రాజధాని సమస్యలపై అవగాహన ఉండేదని, అయినప్పటికీ ఆశించిన స్థాయిలో పరిష్కరించేవారు కాదని కొందరు రైతులు వాపోతున్నారు. కొత్తగా నియమించబడ్డ అధికారులు, సిబ్బందిలో అత్యధికులకు రైతుల సమస్యలపై అవగాహన లేదని రైతులు నీరుకొండ లక్ష్మీ నారాయణ, కొమ్మినేని సత్యన్నారాయణ, పువ్వాడ సురేంద్ర, పలువురు రైతులు వాపోతున్నారు. రాజధాని గ్రామాల్లోని గ్రామ కంఠాలు, ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ, రిజిస్ట్రేషన్‌లలో ఇబ్బందులు తదితర సమస్యలపై పూర్తి స్థాయిలో పరిష్కరించేలా గ్రీవెన్స్‌డే నిర్వాహణాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యలు విన్నవిస్తుంటే మరోక సమాధానం ఇస్తున్నారని వాపోతున్నారు. సమస్యల పరిష్కార దిశగా గ్రీవెన్స్‌డే లక్ష్యం ఉండాలని రైతులు కోరుతున్నారు.

గ్రీవెన్స్ డేలో అర్జీలు ఇస్తున్న రైతులు

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

ఆపదలో ఉన్న పేదవారికి సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని ఎపి పద్మశాలి వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. శుక్రవారం మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పెదవడ్లపూడి గ్రామానికి చెందిన జాస్తి వెంకటేశ్వరావుకు రూ.1,50,000, నిడమర్రు గ్రామానికి చెందిన తాడిశెట్టి సదాశివరావుకు రూ.30,000 వేలు అందజేశారు. ఈ చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ అధ్యక్షులు దామర్లరాజు, మండలాధ్యక్షులు తోట పార్థసారథి, అమరా సుబ్బారావు, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నాయకులు జువ్వాది కిరణ్ చంద్, అబ్దుల్ మజీద్, ఆకుల ఉమామహేశ్వరరావు, మాదాల రమేష్‌బాబు, కందుల నాగార్జున పాల్గొన్నారు.

రూరల్ ఎస్ఐ-2గా బురాన్ షరీఫ్

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ ఎస్ఐ-2 గా షేక్ బురాన్ షరీఫ్ ఉద్యోగ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. 1984లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన ఆయన తుళ్ళూరు, బాపట్ల, రేపల్లె ప్రాంతాలలో పని చేశారు. 2011లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. అలాగే 2015లో ఎఎస్ఐగా పదోన్నతి పొంది అమరావతి, చెరుకుపల్లి, అమతలూరు స్టేషన్‌లో విధులు నిర్వర్తించారు. తాజాగా ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు తెనాలి రూరల్ ఎస్ఐ2 గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

రైలు నుండి జారిపడ్డ వ్యక్తి పరిస్థితి విషమం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఓ వ్యక్తి రైలు నుండి జారి గాయాలైన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు.. చిలువూరు రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాల పక్కన గాయాలతో పడి ఉన్న వ్యక్తిని స్థానికులు గమనించారు. గేట్ కీపర్ ప్రకాష్‌కు సమాచారమందించారు. 108 ద్వారా తెనాలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. కేరళ నుండి న్యూ ఢిల్లీ వెళ్లే కేరళ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నుండి పడి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. క్షతగాత్రుడు ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు.

చిన్నపాటి వానకే చిత్తడి.. చిత్తడి..

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లిలో శుక్రవారం కురిసిన చిన్నపాటి వర్షానికే ఎంపిడిఒ కార్యాలయం సమీపంలోని సిమెంటు ఫ్యాక్టరీకి వెళ్లే రోడ్డు చిత్తడి చిత్తడిగా మారింది. పెద్ద గోతులు పడి రోడ్డు చెరువును తలపిస్తుంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పాలవుతున్నారు. ఈ రోడ్డు పక్కనే ప్రముఖ మందుల తయారీ కంపెనీ ఉంది. నిత్యం వందలాది మంది బ్రహ్మానందపురం, కెసి వర్క్స్ హైస్కూల్ తదితర ప్రాంతాల నుంచి వందలాది మంది రాకపోకలు సాగిస్తూ ఉంటారు. సంవత్సరాల తరబడి ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకోవడం లేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినా రోడ్లు బాగుపడతాయన్న ఆశ కనిపించడంలేదని స్థానికులు వాపోతున్నారు. తెలియని వాహనదారులు వర్షం వచ్చినప్పుడు ఈ రోడ్డు మీదుగా వెళ్లాలంటే బురదను పూసుకుపోయే అనుభవాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఎంటిఎంసి అధికారులు ఈ రోడును బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - తెనాలి

ప్రజాస్వామ్యం లో ప్రతి పౌరుడు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అందుకు సమాచార హక్కు చట్టం ఎంతగానో దోహదపడుతుందని మండల వ్యవసాయ అధికారి జి.ప్రేమ్ సాగర్ అన్నారు. రూరల్ గ్రామం కొలకలూరు రైతు సేవా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఏఓ మాట్లాడుతూ ప్రతి శాఖలోనూ పౌర సమాచార అధికారి ఉంటారని, సమాచారం కావాల్సినవారు సంబంధిత అధికారి ద్వారా పొందవచ్చునన్నారు. తహశీల్దార్ కెవి.గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వంలో వివిధ శాఖలకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని కోరే అధికారం ప్రతి పౌరునికీ ఉంటుందన్నారు. అయితే నిబంధనల మేరకు గోప్యత పాటించాల్సిన సమాచారం మినహా మిగిలిన దానిని అధికారికంగా పొందే అవకాశం ఉందన్నారు. సమావేశంలో ఎంఈఓ 1, 2 డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ, వి జయంతి బాబు పలువురు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, విఏవోలు, రైతులు పాల్గొన్నారు

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - తెనాలి

డొనేట్ ఫర్ పూర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో జొన్నలగడ్డ స్వర్ణముఖి స్మారక ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. స్థానిక ఎబిఎం, ఆర్సీఎం చర్చ్ ఎదురుగా నిర్వహిస్తున్న శిబిరంలో ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులచే రోగులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కొలకలూరు, పరిసర ప్రాంత ప్రజలు ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

స్థానిక అశోక హైస్కూల్లో 29వ తేదీ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ శివప్రసాద్ ఎన్వీఎస్ నాగేశ్వరరావు కోడూరి నాగేశ్వరరావులు శుక్రవారం తెలిపారు. ఈ శిబిరంలో కంటి శుక్లాల పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకురావాలని నిర్వాహకులు తెలిపారు.

వరద బాధితులకు విరాళాలు

ప్రజాశక్తి - తాడేపల్లి

విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు మంత్రి నారా లోకేష్‌ను శుక్రవారం ఆయన నివాసంలో పలువురు కలిసి విరాళాలు అందజేశారు. విజయనగరానికి చెందిన లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వైస్ ఛైర్మన్ పి.శ్రీనివాసరావు రూ.ఐదు లక్షలు, గుంటూరుకు చెందిన తరుణి అసోసియేట్స్ ప్రతినిధులు రూ.ఐదు లక్షలు, గుంటూరుకు చెందిన అవినాష్ ఏజెన్సీస్ యాజమాన్యం రూ.2 లక్షలు, గన్నవరంకు చెందిన ఎంకే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ నిర్వాహకులు రూ.లక్ష, ఆదోనికి చెందిన జి.కృష్ణమ్మ రూ.లక్ష, గుంటూరుకు చెందిన వడ్లమూడి సోమయ్య రూ.60,635, పెదవడ్లపూడికి చెందిన లూథరన్ చర్చ్ నిర్వాహకులు రూ.30 వేలు విరాళాలు అందజేశారు. వారందరికీ నారా లోకేష్ అభినందనలు తెలిపారు.

వరద బాధితులకు విరాళం

ప్రజాశక్తి - మంగళగిరి

వరద బాధితుల సహాయార్థం మంగళగిరి సిందే లక్ష్మయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ముందుకొచ్చారు. శుక్రవారం ఆ సొసైటీ ప్రతినిధులు, ఉండవల్లి నివాసంలో ఉన్న రాష్ట్ర ఐటిశాఖామంత్రి నారా లోకేష్‌ను కలిసి రూ.రెండు లక్షలు విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు ఎస్.బాలకృష్ణ, ఎస్.చందు, ఎస్.ప్రసాద్, హరికృష్ణ, శ్రావణి పాల్గొన్నారు.

'రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన నడుస్తోంది'

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన నడుస్తోందని మంగళగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మంగళగిరి బైపాస్‌రోడ్డులోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముందుగా సమన్వయకర్త బాధ్యతలు తనకు కేటాయించినందుకు అధినేత జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో రాజ్యాంగ పాలన నడవలేదన్నారు. కక్షపూరిత పరిపాలన నడుస్తోందని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కి అనవసర రాద్ధాంతాలు సృష్టిస్తున్నారని అసహనాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గ సమన్వయకర్తగా త్వరలోనే పార్టీ కమిటీలు ఎర్పరిచి పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో తాడేపల్లి పట్టణ వైసిపి అధ్యక్షులు బుర్రముక్కుల వేణుగోపాల రెడ్డి పాల్గొన్నారు.

సిపిఐ అగ్రనేత ఎబి బర్ధన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

సిపిఐ అగ్ర నేత ఏబి వర్ధన్ శతజయంతిని మంగళగిరి సిపిఐ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిపిఐ అగ్ర నేత ఏబి వర్ధన్ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్, భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడిగా సుదీర్ఘకాలం కొనసాగి, అనేక పోరాటాలు చేసి కార్మికుల హక్కుల కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ కంచర్ల కాశయ్య, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.ఈశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి జి.జాన్‌బాబు పాల్గొన్నారు.

ఇవిఎంలను పరిశీలించిన కలెక్టర్ నాగలక్ష్మీ

ప్రజాశక్తి - గుంటూరు

నెలవారీ తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎంలు భద్రపరిచిన గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ శుక్రవారం తనిఖీ చేశారు. సిసిటివి పనితీరు, అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. భద్రతా సిబ్బంది లాగ్‌బుక్‌ను పరిశీలించారు. భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పరిశీలనలో అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పొవర్ జగన్నాథ్, గుంటూరు ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ విజయలక్ష్మీ, ఆర్డీవో శ్రీనివాస్, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ క్రిష్ణారెడ్డి, పశ్చిమ తహశీల్దార్ వెంకటేశ్వర్లు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రైతులకు రుణాలివ్వండి : జెసి

ప్రజాశక్తి - గుంటూరు

సమీక్షలో మాట్లాడుతున్న జెసి భార్గవతేజ

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా పంట రుణాల మంజూరు, మొండి బకాయిల వసూళ్ల, సహకార సంఘాల్లో కంప్యూటరీకరణ పురోగతిపై జిల్లా జాయింట్ కలెక్టర్, జిడిసిసి బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జి ఎ.భార్గవతేజ కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షించారు. రైతులకు రుణాల మంజూరుకు తక్షణం చర్యలు తీసుకోవాలని సిఇఒ టి.కృష్ణవేణిని ఆదేశించారు. ఇతర అంశాల్లోనూ లక్ష్యాలు చేసుకోవాలని చెప్పారు. సమీక్షలో జిల్లా సహకార శాఖాధికారి ఎం.వీరాచారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సాంకేతిక సదస్సులో పాల్గొన్న బృందం

వివిఐటి లో ఐక్యా 2కే24

ప్రజాశక్తి తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నంబూరులో ఐఈటీఈ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఐక్యా 2కే24 సాంకేతిక సదస్సును ఐఈటీఈ విద్యార్థి విభాగం చైర్మన్ డాక్టర్ బి. సూర్యప్రసాద్ ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ వేడుకలో 30 కళాశాలకు చెందిన 1400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. డైవ్ ఇన్ థాట్స్, బ్రేకింగ్ కోడ్స్, మిస్టరీ లూట్, క్రియేటివ్ క్లాష్ వంటి 15 సాంకేతిక అంశాలలో పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఐఈటీఈ చైర్మన్ సూర్యప్రసాద్ మాట్లడుతూ రోజురోజుకీ పెరుగుతున్న ఆధునిక సాంకేతికతను 6జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికత సరైన మార్గంలో మానవాళి అవసరాలకు అనుగుణంగా వినియెగించాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి మాట్లడుతూ విద్యార్థులు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, ఇటువంటి సాంకేతిక సదస్సుల వలన విద్యార్థులు సాంకేతిక మార్పులను సులభంగా తెలుసుకోవచ్చునన్నారు. కార్యక్రమములో ఈ.సీ.ఈ విభాగాధిపతి డాక్టర్ ఎమ్. భానుమూర్తి, ఐఈటీఈ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ ఎన్‌సిసి కేడెట్లకు సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్‌సిసి శిక్షణ, విద్యార్థుల దేశభక్తికి, సామాజిక సేవానిరతికి నిదర్శనం అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎన్‌సిసి బాలుర విభాగ సర్టిఫికెట్-బి పరీక్షల్లో నూరు శాతం ఉతీర్ణత సాధించిన 16 మంది ఆర్‌విఆర్ అండ్ జెసి కాలేజి విద్యార్థులను శుక్రవారం కళాశాల యాజమాన్యం సిబ్బంది అభినందించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్మీ ఉద్యోగాల్లో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయని, ఇంజినీరింగ్ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం దేశరక్షణకు ఎంతో అవసరమని అని, ఎన్‌సిసి ద్వారా పొందే ప్రాథమిక శిక్షణ పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి ఉద్యోగాల లక్ష్య సాధనకు దోహదపడుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్‌సిసి బాలుర విభాగంలో బి-సర్టిఫికెట్లు, 14 మందికి ఏ- గ్రేడ్‌ను, ఇద్దరు విద్యార్థులు బి- గ్రేడ్ సర్టిఫికెట్లను ఇచ్చారు. విద్యార్థులను అభినందించిన వారిలో డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీనివాసరావు, బాలుర విభాగ ఆఫీసర్ లెఫ్ట్ నెంట్ డాక్టర్ తారాచంద్ పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో కామెర్ల రోగికి అరుదైన శస్త్రచికిత్స

అన్నవాహికను తొలగించి కొత్తది ఏర్పాటు

వైద్యులకు సూపరింటెండెంట్ అభినందనలు

శస్త్రచికిత్స చేయించుకున్న పేషెంట్‌తో వైద్యులు, సూపరింటెండెంట్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

కామెర్ల వ్యాధి ముదిరి చివరకు క్యాన్సర్ వ్యాధికి గురైన పేషంట్ కు సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు అద్భుతమైన ఆపరేషన్ విజయవంతం చేసారని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఈ కేసు వివరాలను ఆయన వెల్లడించారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన లెనిన్ బాబు కామెర్ల వ్యాధితో ఏడాది నుంచి బాధ పడుతున్నాడు. ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరిగినా ఫలితం కనిపించలేదు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న క్రమంలో గత ఏడాది సెప్టెంబర్ చివరి వారంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాడు. గ్యాస్ట్రో ఎంట్రలాజి హెచ్ ఓ డి డాక్టర్ కవిత చూసి వివిధ పరీక్షలు చేసిన తర్వాత అక్టోబర్ నాలుగున స్టంట్ వేశారని చెప్పారు. ఆతరువాత మరో సారి రెండో స్టంట్ వేశారని తెలిపారు. ఈక్రమంలో జ్వరం రావడం తో ఆసుపత్రి గాస్ట్రో ఎంట్రాలజీ వైద్యుల వద్దకు వచ్చారు. ఆ విభాగం డాక్టర్ కవిత, డాక్టర్ నాగూర్ బాషా, డాక్టర్ అనిల్ చర్చించుకుని సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులకు రిఫర్ చేసారని ఆయన చెప్పారు. ఆ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అందె వెంకటేశ్వర్లు పేషంట్ ను ఆసుపత్రిలో చేర్చుకుని వివిధ పరీక్షలు చేసారు. కడుపులో గడ్డలు ఉన్నట్లు గుర్తించారు. అన్న వాహిక చెడిపోయిందని దాని స్థానంలో కొత్త ప్రేగు అమర్చడం రిస్కతో కూడుకున్నదని, పేషెంట్ కుటుంబ సభ్యుల అనుమతితో క్లిష్టతరమైన శస్త్రచికిత్సను చేశారని తెలిపారు. అన్న ప్రేగును తీసివేసి దాని స్థానంలో కొత్త అన్న ప్రేగును అమర్చి కణుతులను తీసి ల్యాబ్ కు పంపించారని ఆయన తెలిపారు. ఆ కణితులలో క్యాన్సర్ ఉందని గుర్తించారని ఆయన చెప్పారు. ఆపరేషన్ విజయవంతం అయినప్పటికీ క్యాన్సర్‌కు సంబంధించి పేషంట్‌కు కిమో చేయిస్తే బాగుటుందని వైద్యులు సూచించినట్లు ఆయన వివరించారు. పేషంట్ ఆరోగ్యం గా ఉన్నాడని ఆయన తెలిపారు. ఈ ఆపరేషన్ లో డాక్టర్ కోటి వెంకటేశ్వర్లు, డాక్టర్ సత్యదేవ్, డాక్టర్ వంశీ, అనస్థీషియా విభాగం డాక్టర్ పోలయ్య, డాక్టర్ శాంసన్ దేవ్, డాక్టర్ శ్వేత, డాక్టర్ దీప్తి శాలిని పాల్గొన్నారని ఆయన చెప్పారు.

ప్రొఫెసర్ నాదెండ్ల రామారావుకు ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు

ప్రజాశక్తి - గుంటూరు

ఉపాధ్యాయ వృత్తిలో మూడు దశాబ్దాలకు పైగా తనదైన ముద్ర వేసుకున్న చలపతి ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు 'జాతీయ ఉత్తమ ప్రిన్సిపల్' అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు కోసం దేశవ్యాప్తంగా 300 దరఖాస్తులురాగా నాదెండ్ల రామారావు ఎంపికవడం విశేషమని చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి. ఆంజనేయులు, సెక్రటరీ సుజిత్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఒరిస్సా రాజధాని భువనేశ్వర్‌లోని ఉత్కల్ యూనివర్సిటీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును రామరావుకు ప్రదానం చేశారు.

సత్కారం పొందుతున్న ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు

టిజెపిఎస్ లో ప్రపంచ పర్యాటక దినోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా స్థానిక టిజెపిఎస్ కాలేజీలో మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి మాట్లాడుతూ దేశాభివృద్ధిలో పర్యాటక రంగం ఎంతో కీలకమన్నారు. మనకు వారసత్వ సంపదగా వచ్చిన అద్భుతమైన శిల్ప సంపద, చెక్కు చెదరని దేవాలయాలు, రాజ కోటలు, దేశంలో వివిధ ప్రాంతాల సంస్కృతులు తెలియచేసే చిత్రంకళలు వంటివి దేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తెస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు పర్యాటకం గురించి క్విజ్ పోటీలు, ఒక చిత్రం ఇచ్చి దాని సంభాషణలు రాయడం అనే పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి

కార్యక్రమంలో డాక్టర్ కె.శాస్త్రి, డాక్టర్ నాగనిర్మల, విజయలక్ష్మి పాల్గొన్నారు.

భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన సచ్చిదానందమూర్తి

శత జయంతి వారోత్సవాల్లో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

ప్రజాశక్తి - గుంటూరు

భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత పద్మవిభూషణ్ సచ్చిదానంద మూర్తిదేనని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎన్‌టీఆర్ విజ్ఞాన్ లైబ్రరీ, స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యుమానిటీస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శత జయంతి వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సచ్చిదానంద మూర్తి గుర్తుగా తమ యూనివర్సిటీ లైబ్రరీలో ఆయన పేరు మీద ఇప్పటికే ఒక బ్లాక్‌ను ఏర్పాటు చేశామన్నారు. సామాన్యులకు తత్వశాస్త్రాన్ని విపులంగా అర్థమయ్యేటట్లు వివరించడంలో ఆయన ఎనలేని కషి చేశారని చెప్పారు. ఎన్నో గ్రంథాలను ఆంగ్లంలోను, తెలుగు హిందీలో కూడా రచించారని, విద్యార్థులంతా సచ్చిదానంద మూర్తి బోధనలను ఆచరించాలని సూచించారు. వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ సచ్చిదానంద మూర్తి తన 14వ ఏటనే రచనలు ప్రారంభించారని తెలిపారు. ఆయన సూచించిన రాడికల్ ఫిలాసఫీని యువత ఆచరించాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత సచ్చిదానందమూర్తి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

సచ్చిదానందమూర్తి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న లావు రత్తయ్య, విద్యార్థులు

బిహెచ్ లో కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సు

ప్రజాశక్తి -గుంటూరు

విద్యార్థులు కష్టపడి చదవడం ద్వార ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని యువజనుల సర్వీసుల శాఖ, స్టెప్ మేనేజర్ బి రాధిక తెలిపారు. శుక్రవారం గుంటూరు బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో 200 మంది విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసము, కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాధారాణి అధ్యక్షన కార్యక్రమంలో కెరీర్‌కౌన్సిలింగ్ ట్రైనర్ ప్రత్యూష సుబ్బారావు, రాధిక విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. నాయకత్వ లక్షణాల గురించి తెలియజేస్తూ, వారిలోని సృజనాత్మక శక్తిని మేల్కొలిపి వారి భవిష్యత్తును తీర్చి దిద్దుకునే విధానాన్ని వివరించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర దీప్తి, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాధిక